జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
కామారెడ్డి
శనివారం 25 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

# గండికోట మహా దేవుని ఆలయానికి బాలీవుడ్ ప్రియాంక చోప్రా



**రాజంపేట (దోమకొండ) జనవరి 24 (ప్రజా జ్యోతి)**
దోమకొండ మండల కేంద్రానికి బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా శుక్రవారం గండికోట కొలువుదీరిన మహా దేవుని ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. ఆమె ఆలయంలో సోమసూత్ర శివలింగానికి అభిషేకాలు చేసి, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, గండికోటలోని అద్దాలమేడ మరియు ఇతర ప్రసిద్ధ ప్రాంతాలను సందర్శించారు. ప్రియాంక చోప్రా పర్యటన స్థానికులలో హర్షాన్ని కలిగించింది. ఈ దర్శనం అభిమానులను అలరిస్తూ, ఆమె ఆలయంలోకి ప్రవేశించిన సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పూజల అనంతరం, ప్రియాంక చోప్రా గండికోట ప్రాంతాన్ని సందర్శించి, అద్దాలమేడలో ఫోటోలు తీసుకున్నట్లు సమాచారం.

# గ్రామసభ.. రసాభాస




- ప్రత్యేక అధికారి చొరవ శూన్యం
- అధికారులను నిలదీసిన గ్రామస్తులు
- నిరాశతో లబ్ధిదారులు
- సర్వే సరిగ్గా లేదు అని లబ్ధిదారుల ఆవేదన

**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు. ఈ యొక్క సభలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. సర్వే ఆధారంగా ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ సభలో వ్యవసాయ శాఖ ఏఈఓ రాకేష్ సర్వే నివేదికను చదివి వినిపించడం జరిగింది. తదుపరి ఈ యొక్క పంటల సర్వేలో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సభాముఖంగా తెలిపారు. తదుపరి గ్రామ సెక్రెటరీ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సర్వే ఆధారంగా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల నివేదిక, ఇందిరమ్మ ఇండ్ల జాబితా చదివి వినిపించారు. ఇదే క్రమంలో అర్హులైన లబ్ధిదారులు? తమ పేర్లు నివేదికలో పొందుపరచలేదని సర్వే సరిగ్గ నిర్వహించలేదని కొందరు పేర్లు వచ్చాయి. మరికొందరు పేర్లు రాలేవని, వాగ్వాదానికి దిగారు. తదుపరి గ్రామ సభ రసాభాసగా తయారైంది. ఈ క్రమంలో ప్రత్యేక అధికారులు చొరవ చూపి ప్రజలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై లబ్ధిదారులు ఆవేదన తో ఉన్నత స్థాయి అధికారులను నిలదీశారు. లబ్ధిదారులు ఈ విషయంపై మాట్లాడుతూ కొందరికి రుణమాఫీ కాలేదని, మరి కొందరు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిపై అర్హులై ఉండి కూడా పేర్లు గుర్తించకపోవడం పై మండిపడ్డారు. ఈ విషయంపై అధికారులు స్పందించి లబ్ధిదారులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం శూన్యం కావడంతో పోలీస్ పహారా మధ్య మరో

వివరాలు 2లో..

## జాతీయ ఓటర్ల దినోత్సవానికి జిల్లాలో భారీ ఏర్పాట్లు: కలెక్టర్

**రాజంపేట(కామారెడ్డి) జనవరి 24 (ప్రజా జ్యోతి)**
జాతీయ ప్రజాస్వామ్య సంప్రదాయానికి ప్రధానమైన జాతీయ ఓటర్ల దినోత్సవం ఈసారి మరింత ఉత్సాహంగా జరుపుకోనున్నారు. నేడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ ఏడాది దినోత్సవం థీమ్ ఓటును మించి ఏమీ లేదు – నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అని ప్రకటించబడింది. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలపరచగలరని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రతి పౌరుడికి తన బాధ్యతను గుర్తుచేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని



## ప్రజాపాలన వార్డు సభలో పథకాల అమలు పై అవగాహన



# మాదిగ రిజర్వేషన్ పోరాట నూతన కమిటీ ఎన్నిక



**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి)**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోనబడినది. అదేవిధంగా యూత్ కమిటీ మహిళా కమిటీ ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా దుబ్బాక నారాయణ, ఉపాధ్యక్షులుగా బాబు, ప్రధాన కార్యదర్శిగా కాస్తారి శైలేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యదర్శులు ఏడారపు నరసయ్య, యూత్ కమిటీ అధ్యక్షులు నవీన్, ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నాయకులు, కార్యదర్శి కొత్తల యాదగిరి మాదిగా, బట్ట వెంకట్ రాములు, రామారెడ్డి మండల అధ్యక్షులు ఏనుగుర్తి రాజ నరసయ్య, మండల ఉపాధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు బాణాపురం లావణ్య, రామారెడ్డి గ్రామ అధ్యక్షులు ముట్లకుఎల్లయ్య, తదితరులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆవాస ప్రాంత పాఠశాల పిల్లలకు ఆటల పోటీలు



**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఆవాస ప్రాంత పాఠశాలలో పిల్లలకు విద్యాబోధనలు నేర్పుతున్న సందర్భంగా జనవరి 26 రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలలో మానసిక ఉల్లాసానికి ఆవాస ప్రాంత పాఠశాల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు, సి అర్ పి మహమూద్, వివి సువర్ణ, బట్టి, సూపర్వైజర్ పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవానికి జిల్లాలో భారీ ఏర్పాట్లు: కలెక్టర్

**రాజంపేట(కామారెడ్డి) జనవరి 24 (ప్రజా జ్యోతి)**



జాతీయ ప్రజాస్వామ్య సంప్రదాయానికి ప్రధానమైన జాతీయ ఓటర్ల దినోత్సవం ఈసారి మరింత ఉత్సాహంగా జరుపుకోనున్నారు. నేడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ ఏడాది దినోత్సవం థీమ్ ఓటును మించి ఏమీ లేదు – నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అని ప్రకటించబడింది. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలపరచగలరని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రతి పౌరుడికి తన బాధ్యతను గుర్తుచేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంచడం, సక్రమమైన ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరికీ సమానమైన పాత్రను కల్పించడం ముఖ్య లక్ష్యమని అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, అలాగే ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణలు ప్రజాస్వామ్యంపై అవగాహన కార్యక్రమాలు ఓటు హక్కు వినియోగంపై చర్చలు ప్రత్యేకంగా రూపొందించిన థీమ్ సాంస్కృతిక

**ప్రదర్శనలు ఓటర్లకు సూచన:**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందేశాన్ని ప్రతి ఒక్కరు గుండె నిండా చేర్చుకుని, ఓటు హక్కు వినియోగంలో ప్రాముఖ్యతనూ బాధ్యతనూ గుర్తించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా నూతన ఓటర్లు, ప్రజలు ఎన్నికల విధానంపై అవగాహన పెంపొందించుకుంటారు. ప్రజాస్వామ్య విలువలను ప్రతిఫలించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

కొంత సమయం కేటాయించి లబ్ధిదారులకు నచ్చ చెప్పే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇదే గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, తదుపరి గ్రామపంచాయతీలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సువర్ణ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, సెక్రెటరీ క్రాంతి కుమార్, ఏ ఈ ఓ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ ధైర్యపడవద్దు ప్రభుత్వ పథకాలు

# అందరికీ అందుతాయి

### - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి

**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామసభలలో జరుగుతున్న తెల్ల రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,బోనస్ లాంటి సంక్షేమ పథకాలు రానీ వాళ్ళు చాలామంది ప్రభుత్వాన్ని నిలదీయడం సరికాదు. ప్రజలు ఎవరూ కూడా అధైర్య పడకూడదు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చెందుతాయి దానితోపాటు ప్రభుత్వ అధికారులు అన్ని పరిశీలించి సహకరిస్తారు. జిల్లావ్యాప్తంగా మరియు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలలో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బాధపడుతున్నారు. ఈ సమస్యను పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పునర్ పరిశీలించి తిరిగి ఇందిరమ్మ కమిటీలు వేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకొని ఇందిరమ్మ కమిటీల యొక్క పనితీరును పరిశీలించవలసిందిగా కోరడం జరిగింది. ఒకవేళ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుపోతే రేపు భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దయచేసి ఇందిరమ్మ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. ఇందిరమ్మ కమిటీలలో పార్టీకి పని చేయని కార్యకర్తలు ఉంటే వారిని గుర్తించి తిరిగి మరోసారి కమిటీని పునరుద్ధరించడం జరుగుతుందని పార్టీ ఆదేశానుసారం తెలపడం జరిగిందని అన్నారు.



# జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ




**రాజంపేట (బాన్సువాడ) జనవరి 24 (ప్రజా జ్యోతి)** జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను బాన్సువాడ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, బాలికల ప్రతిభను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను చాటిచెప్పారు. కార్యక్రమంలో ఆగ్రో చైర్పర్సన్ కాసుల బాలరాజు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ. ప్రమీల మేడం, ముఖ్య నాయకులు, అధికారులు, సి. డబ్ల్యూ. సి మెంబర్ స్వర్ణలత, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మహిళా సాధికారత సిబ్బంది, సఖి సిబ్బంది, ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బాలికల హక్కులు, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది.

# బాన్సువాడలో వికలాంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం ఘనంగా నిర్వహణ



**రాజంపేట(బాన్సువాడ) జనవరి 24 (ప్రజా జ్యోతి)** బాన్సువాడలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో అలింకో హైదరాబాదు సంస్థ మరియు జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో వికలాంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం నుండి వివిధ రకాల వైకల్యాలతో ఉన్న వికలాంగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, వికలాంగుల ఉపకరణాల ఎంపిక విధానంపై అలింకో ప్రతినిధులను మరియు జిల్లా సంక్షేమ అధికారి ఏ. ప్రమీల గారిని సమగ్రంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఈ శిబిరాల ద్వారా మొత్తం 1892 మంది వికలాంగులు గుర్తింపు పొందారు. ఎంపికైన వారికి ఉచితంగా బ్యాటరీ సైకిళ్లు, వీల్‌చైర్లు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు వంటి ఉపకరణాలు అందజేయబడతాయి. ఈ కార్యక్రమంలో ఆగ్రోటెక్ చైర్మన్ కాసుల బాలరాజు గారు, వివిధ ప్రజాప్రతినిధులు, మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో పథకాల అమలుపై అవగాహన

**రాజంపేట (గాంధారి) జనవరి 24 (ప్రజా జ్యోతి)** అర్హత కలిగిన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ తెలిపారు. శుక్రవారం ఖర్కవాడి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని పలు కీలక అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి పథకాలు అర్హులకు మంజూరు చేయడానికి గ్రామ సభ అనుమతిని తీసుకుని, పూర్తి పారదర్శకతతో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో దరఖాస్తు చేసిన వారి జాబితాలను గ్రామ సభలో చదివి వినిపించడముతో పాటు, ఏవైనా అభ్యంతరాలు లేదా ఆక్షేపణలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు, ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని వివరించారు. గ్రామ



సభ ఆమోదం పొందిన తర్వాత మాత్రమే పథకాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడం మరియు సమర్థవంతమైన పథకాల అమలు ప్రజాపాలన గ్రామ సభల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# ప్రజాపాలన వార్డు సభలో పథకాల అమలు పై అవగాహన







**రాజంపేట (కామారెడ్డి) జనవరి 24 (ప్రజా జ్యోతి)** పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 36వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన పేదల నుండి దరఖాస్తులు స్వీకరించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. గత ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తులను వార్డు సభల్లో ఆమోదం పొందించి, ప్రస్తుతం సమర్పించిన కొత్త దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ముసాయిదా జాబితాలను సభలో చదివి, వాటిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. అలాగే, జాబితాలో పేర్లు రానివారు ఇప్పటికీ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది అని, దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయం లేదా తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించవచ్చని వివరించారు. మున్సిపల్ ఛైర్పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, ఇళ్ల స్థలాలు లేని వారు, రేషన్ కార్డులు పొందే అర్హత కలిగిన వారు కూడా దరఖాస్తు చేయవచ్చని, అర్హులందరికీ పథకాలు అందే వరకు దరఖాస్తులు స్వీకరించడంలో నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు కౌన్సిలర్ లతా శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సమగ్ర ప్రజాపాలన ద్వారా పథకాలు అర్హుల వరకు చేరేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అధికారులు వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం, పథకాల అమలు పరిపాలనా సమర్థతను పెంచే దిశగా కీలకమని అన్నారు.

# గ్రామ సభలో అధికారులను నిలదీసిన గ్రామస్థులు

## -ముగిసిన ప్రజా పాలనా గ్రామసభలు



**నాగిరెడ్డి పేట్,జనవరి24(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అర్హులకు గాకుండా అనర్హులకు కేటాయించటం పట్ల గోపాల్ పేట్ గ్రామ సభలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగిరెడ్డి పేట్ మండలంలోని గోపాల్ పేట్,గోలిలింగాల,బొల్లారం,చిన్నఆత్మకూర్,జలాల్ పూర్,మెల్లకుంటతండా,కన్నారెడ్డి, మాసానిపల్లి,జప్తి జానకంపల్లి గ్రామాలల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామస్తుల సమక్షంలో ఆయా శాఖల అధికారులు అర్హులైన జాబితాను చదివి వినిపించారు. గోపాల్ పెట్ గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జాబితాను చదువుతున్నప్పుడు గ్రామా ప్రజలు అధికారులను అడ్డుకున్నారు. మిద్దెలు మెడలు ఉన్నవారికి ఇండ్లు,రేషన్ కార్డులు ఎలా మంజూరు చేస్తారని ఇండ్లు లేని నిరుపేదల పేర్లు ఎక్కడ అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . దాంతో కొంత సమయం మేరకు సభ నిలిచిపోవడంతో పోలీసులు,అధికారులు కల్పించుకొని ప్రస్తుతం ప్రభుత్వ దగ్గర ఉన్న నివేదిక ప్రకారం జాబితా వచ్చిందని పేర్లు రానివారి నుంచి మళ్ళి దరఖాస్తులు స్వీకరిస్తామని సూచించారు. అనంతరం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నాలుగు రోజులు పాటు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు శుక్రవారతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో మండల2ప్రత్యేక అధికారి రత్నం,డియల్పివో సురేందర్ఎం ,పీడీఓ ప్రభాకర్ చారీ,తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ మహమ్మద్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ,వ్యవసాయశాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రగతికి సమాజం ఆర్థికంగా చేయూతనివ్వాలి

## - దాతల సహకారంతో స్కూల్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

## - మండల విద్యాధికారి రామస్వామి

**తాడ్వాయి జనవరి 24( ప్రజా జ్యోతి)**తాడ్వాయి మండలం కాళోజివాడి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో దాతల తల్లిదండ్రుల సహకారంతో పిల్లలకు స్పోర్ట్స్ యూనిఫామ్ బెల్ట్స్ ,ఐడి కార్డ్స్ అందించడం జరిగింది ఎంఈఓ రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపాలని, బాగా చదువు నేర్చుకుని విద్యావంతులవుతారని తెలిపారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సమాజం సహకరిస్తే ఆశించిన స్థాయిలో పిల్లలు ప్రగతిని సాధిస్తారని తెలిపారు. మండల నోడల్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ.. పిల్లలకు సమాజం నుండి ఆర్థిక సహాయం అందిస్తే మరింత ప్రయోజకులు అవుతారని తెలిపారు. దాతలు 50 వేల రూపాయలు పిల్లల వసతుల కోసం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి ,ఏలేటి వెంకట్ రెడ్డి, రంజిత్ ,ప్రసాద్, రాజు ,రవి ,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఉపాధ్యాయులు అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజంపేట మండలంలో 22,360 ఓటర్లు



**రాజంపేట జనవరి 24 (ప్రజా జ్యోతి)** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాజంపేట మండలానికి సంబంధించిన ఓటర్ల గణాంకాలను తహసీల్దార్ ప్రకటించారు. కామారెడ్డి మరియు ఎల్లారె డ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓటర్ల వివరాలను తెలియజేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోపురుష ఓటర్లు: 4,547 మహిళా ఓటర్లు: 5,047మొత్తం ఓటర్లు: 9,594ఎల్లారెడ్డి నియోజకవర్గంలోపురుష ఓటర్లు: 6,187మహిళా ఓటర్లు: 6,579 మొత్తం ఓటర్లు: 12,766ంాజంపేట మండలం మొత్తంగా పురుష ఓటర్లు: 10,734మహిళా ఓటర్లు: 11,360మొత్తం ఓటర్లు: 22,360 ఈ వివరాలను తహసీల్దార్ మరియు ఏఈఆర్ఓ రాజంపేట వెల్లడించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో గుర్తించవలసిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు పాత్ర కీలకమని పేర్కొన్నారు.

# బీబీపేట్ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆహ్వానం



**రాజంపేట (బిబిపేట్) జనవరి 24 (ప్రజా జ్యోతి)** బీబీపేట్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్, మరియు తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ గారిని ఇటీవల కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలసి, బీబీపేట్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా, పాఠశాల, ఆధ్యాత్మిక కార్యకలాపాలు మరియు సామాజిక సేవలపై చర్చలు జరిపిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆధ్యాత్మిక, సమాజసేవ కార్యక్రమాల విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. కైలాస్ శ్రీనివాస్, తమ సమయాన్ని ఇచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సన్నద్ధత తెలిపారు.

# రాజంపేటలో అసత్య ప్రచారాలపై జూకంటి మోహన్ రెడ్డి క్లారిఫికేషన్



**రాజంపేట, జనవరి 24 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని వెలేకరుల సమావేశంలో జూకంటి మోహన్ రెడ్డి, తనపై జరిగిన అసత్య ప్రచారాలపై క్లారిఫికేషన్ ఇచ్చారు. రాజంపేట గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూకంటి మోహన్ రెడ్డి, నేను ఆస్తి కబ్జా చేసిన అనుమానాలను నిరూపిస్తే నేను ఎలాంటి శిక్షకు కూడా సిద్ధమని అన్నారు. ఆయన చట్టపరంగా రికార్డులను చూపిస్తూ, తన వంశపరంగా వస్తున్న భూములను ప్రభుత్వ పాఠశాల, సొసైటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేశారని వివరించారు. 637 సర్వే నెంబరు 12 గుంటల భూమి కబ్జా చేసారని వచ్చిన ఆరోపణలు వాస్తవం కాదని చెప్పారు. అలాగే 576 సర్వే నంబర్లు రెండు ఎకరాల సొంత భూమి ఉందని, 569 సర్వే నెంబర్లు లో ఎలాంటి భూమిలేదు అని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కాలువలో మూడు లక్షలు తీసుకున్న ఆరోపణలు అసత్యమని, ఈ ఆరోపణలు తనపై వ్యక్తిగత కక్షల కారణంగా జరిగాయని తెలిపారు. గురువారం షబ్బీర్ అలీ గారికి వినతి పత్రం అందజేయడం సరైనది కాదని పేర్కొనగా, “వారి చేసిన ఆరోపణలు నిజమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధమని చెప్పారు. జూకంటి మోహన్ రెడ్డి, రాజంపేట నూతన మండల ఏర్పాటులో తన కృషి గురించి మాట్లాడారు. ఆయనపై జరుగుతున్న అసత్య ప్రచారాలు రాజకీయ కుట్ర భాగంగా చేస్తున్నారని, తనను దెబ్బతీయడానికి కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

# పల్లెనిద్ర పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**తాడ్వాయి జనవరి 24 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం దేమి కలాన్ గ్రామంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు తాడ్వాయి మండలం యూత్ అధ్యక్షులు అఖిల్ రావు , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట రమేష్, కోఆర్డినేషన్ కమిటీ గ్రామ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామంలో ఎమ్మెల్యే చేస్తున్నటువంటి అభివృద్ధి గురించి మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాల గురించి చర్చించడం జరిగినది. స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు ఏకతాటి పై నిలబడి పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థిని గెలిపించాలని కోరడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి , మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు శ్యామ్ రావు, మండల ఉపాధ్యక్షులు గైనీ శివాజీ , మండల ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్ ,సీనియర్ నాయకులు పోతురాజు సాయిలు, గ్రామ ఉపాధ్యక్షులు సాయిలు ,ప్రకాష్‌రెడ్డి, ఆనందం , శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు చందు, భూపతి రెడ్డి ,రవి ,చాంద్ పాషా , ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజు , స్వామి సంజీవలు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం గుర్తింపు



**నాగిరెడ్డి పేట్,జనవరి24(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలం తాండూర్ లో గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయుటకు రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ ప్లాంటును సుమారు 3 కోట్ల రూపాయలతో నెలకొల్పనున్నారు. అందుకు తాండూర్ గ్రామ శివారులోని 86 సర్వే నెంబర్ లో 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. అటవీప్రాంతంలో గల ప్రభుత్వ స్థలాన్ని కొలతలు వేసి హద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహమ్మద్,సర్వేయర్ కమలాకర్ తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులపై మండిపడ్డ గ్రామస్తులు





**రాజంపేట, జనవరి 24 (ప్రజా జ్యోతి)**రాజంపేట మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో గ్రామస్తులు అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని అపర్ణ, ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితా, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన వారి పేర్లను చదివి వినిపించారు. ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేకపోతే ఆందోళన చెదవలసిన అవసరం లేదు, తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి పేర్లు ఆన్లైన్‌లో నమోదు చేస్తాం" అని చెప్పారు. అయితే, జాబితాలో వారి పేర్లు లేకపోవడంతో పలు గ్రామాలలో వారు అధికారులపై తీవ్ర విమర్శలు చేశారు. "మా పేర్లు జాబితాలో ఎందుకు చేర్చలేదు? అని గ్రామస్తులు అధికారులపై ప్రశ్నలతో విచారణ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, రైతులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

### 7వేలు నగదు, రెండు ద్విచక్రవాహనాలు రెండు మొబైల్ సీజ్



**నాగిరెడ్డి పేట్(ఎల్లారెడ్డి) జనవరి 24 (ప్రజాజ్యోతి):** పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటన ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం కళ్యాణి గ్రామ శివారులోని పోచమ్మ గుడి పక్కన ఖాళీ స్థలంలో కొందరి వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈమెరకు పోలీసులు పేకాట స్థానంపై దాడి చేశారు. అక్కడ పేకాటాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 7030 రూపాయలు నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని సిజ్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఎల్లారెడ్డి మండల పరిధిలోని ఎవరైనా పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు

**తాడ్వాయి జనవరి 24 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం లో చందాపూర్ ,సంగోజి వాడి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు సజావుగా నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారుల జాబితా గ్రామసభలో వినిపించడం జరిగింది. పేర్లు రానివారు అధైర్యపడవద్దని ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని సిపిఓ రాజారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం ,తాసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సాజిద్ అలీ, ఎంపీ ఓ సవిత రెడ్డి ,ఏవో నరసింహులు, ఏపీవో ,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు అవార్డు



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 24 ( ప్రజా జ్యోతి)** హైదరాబాద్: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు 2024 సంవత్సరానికి సంబంధించిన బెస్ట్ ఎలక్టోరోల్ ప్రాక్టీసు అవార్డు ను నేడు హైదరాబాద్ రవీంద్ర భారతి లో ప్రసాదించనున్నారు.

ఈ అవార్డు, ఆశిష్ సాంగ్వాన్ గతంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ గా పనిచేసిన కాలంలో ఆయా విధానాలలో చేసిన అద్భుతమైన ప్రదర్శనలకు ఇచ్చిన గౌరవం. ఆవార్డును స్వీకరించే సందర్బంగా ఆయన ఈ అవార్డు నాకు ఇచ్చిన గౌరవాన్ని ప్రీతి తెలుపుతూ, నేను సేవలందించిన ప్రాంతంలో ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేయాలని, ప్రజల అవగాహన పెంచుకోవడం కోసం మరింత కృషి చేస్తాను, అని తెలిపారు.

# శివాయిపల్లిలో గ్రామ సభలో అధికారులపై ఆగ్రహం



**రాజంపేట, జనవరి 24 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సభలో, ప్రభుత్వ పథకాలకు సంబంధించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి అధికారులు అర్హుల జాబితాను చదివి వినిపించారు. ఈ జాబితాలను చూసి శివాయిపల్లి గ్రామస్తులు ఆగ్రహంతో స్పందించారు. మిద్దెలు మెడలు ఉన్నవారికి ఇండ్లు, రేషన్ కార్డులు ఎలా మంజూరు చేయవచ్చని?" అని ప్రశ్నించారు. ఇండ్లు లేని నిరుపేదల పేర్లు ఎక్కడ?" అని అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో సభ కొంత సమయం నిలిచిపోయింది. అనంతరం, అధికారులు మరియు పోలీసులు కలిపి ప్రజలను సమర్థిస్తూ, ప్రస్తుతం ఉన్న నివేదిక ప్రకారం జాబితా వచ్చిందని, పేర్లు రానివారి నుండి మళ్లీ దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించారు. అప్పుడు, అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### - నూతన అధ్యక్షులుగా దోమల శ్రీధర్

**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి పద్మశాలి సంఘం భవనంలో 91 మంది సంఘ సభ్యుల సమక్షంలో 2025 సంవత్సరానికి నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక కొరకు ఎలక్షన్ అధికారులు సామల రాజేశ్వర్,బత్తిని శ్రీకాంత్ ,బిట్ల అవినాష్ , లక్ష్మి పతి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరగడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా దోమల శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా కాముని కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సుప్పని రవి, కోశాధికారిగా భూపతి శ్రీనివాస్, ఆడిటర్ కోమటి దుర్గ ప్రసాద్, సహాయ కార్యదర్శి లుగా బుర్ల గంగాధర్,గోనే లింగం, లను శిక్షణ సమితికి ఎల్లగొండసంతోష్, మదాసు శ్రీనివాస్, ధ్యవరశెట్టి గణేష్,అల్లందస్ మధు, చుక్కాపురంగణేష్,లను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా ఎన్నికైన దోమల శ్రీధర్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ఎలక్షన్ అధికారులకు మరియు సంఘా సభ్యుల కు ధన్యవాదములు తెలపడం జరిగింది.

